

మంత్రి వేణు పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కాజులూరు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పర్యటన విజయవంతం చేయాలని సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి కోరారు. మంగళవారం కుయ్యేరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కృష్ణమూర్తి విలేకరులతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పేదలకు అందించిన సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి వివరిస్తామన్నారు. పథకాలు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, లేకపోతే పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. మంత్రి వేణుగోపాల కృష్ణ ఉదయం ఏడు గంటల నుండి గ్రామంలో పర్యటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు.

సమస్యలపై అంగన్‌వాడీల జాతా

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని పలువురు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన జీపు జాతా జిల్లాలో పలు ప్రాంతాల్లో మంగళవారం పర్యటించింది.

ప్రజాశక్తి-యంత్రాంగం

పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్న జాతాకు అంగన్వాడీలు స్వాగతం పలికారు. అనంతరం సభ నిర్వహించారు. ఈ సదర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ చంద్రావతి, సిఐటియు జిల్లా నాయకులు కె.చిన్న ప్రాజెక్టు అధ్యక్షురాలు సిహెచ్.రమాప్రభ మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్ల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, బాలికా శిశు సంరక్షణ పథకాన్ని పటిష్ట పరచాలని, బడ్జెట్‌లో ఈ పథకానికి నిధులు కేటాయించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు ఎస్‌కె.పద్మ, ఎన్.శ్రీను, డి.తులసీదేవి, విజయశాంత, భవాని, నళిని, ప్రశాంతి, డి.బేబీ, ప్రజావాణి, నాగ గన్నిక పాల్గొన్నారు. **పెద్దాపురంలో** జాతాకు పెద్దాపురంలో అంగన్‌వాడీలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేష బాబ్జి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావతి మాట్లాడారు. అంగన్వాడీల వేతనాలు పెంచుతానని సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని, కానీ నేటి వరకు ఆ హామీని నెరవేర్చలేదన్నారు. పని భారం మాత్రం అంగన్వాడీలపై అధికంగా మోపారన్నారు. యాప్‌ల పేరుతో అంగన్వాడీలపై పని ఒత్తిడి పెంచుతున్నారని విమర్శించారు. లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. జులై 10న అంగన్వాడీల కోర్కెల దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 48 గంటలపాటు కలెక్టరేట్ ఎదుట ధర్నాలు జరపాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో మేరీ సమాధానం, షేక్ పద్మ, మేరీ, సుజాత, శాంత, నక్కెళ్ళ శ్రీను, అమల, నాగమణి, టిఎల్.పద్మ, లిల్లీ, స్నేహలత, జాగారపు సూర్యకుమారి, రమణమ్మ, కాలే దేవి, సావిత్రి, సత్య, దేవి తదితరులు పాల్గొన్నారు. **గొల్లప్రోలు** బస్టాండ్ వద్ద జాతాలో యూనియన్ మండల నాయకులు సత్యవతి, సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ కె.చిన్న, చంద్రావతి మాట్లాడారు. ఈ కార్యక్రమం పాల్గొన్న నాయకులు ఎస్‌కె.పద్మ, ఎన్.శ్రీను, రాఘవమ్మ, వెంకటలక్ష్మి, అమల, వెంకటలక్ష్మి, సూర్యకాంతం, రాణి పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** ఉప్పాడ రింగ్ రోడ్డులో జాతాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి గుర్రాల అప్పారెడ్డి, మండల సిఐటియు అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, లక్ష్మీ, మేరీ, శ్రీను, పద్మ, సత్యవతి పాల్గొన్నారు.


యు.కొత్తపల్లిలో.


పిఠాపురంలో..


పెద్దాపురంలో..


గొల్లప్రోలులో..

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి పోరాటం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

జగన్ ప్రభుత్వం ఇచ్చిన 1214 మెమోను రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలని, నాలుగేళ్ల నుంచి పెండింగ్‌లో పెట్టిన పథకాల పరిహారాలను కార్మికులకు తక్షణమే చెల్లించాలని ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి.నరసింహారావు డిమాండ్ చేసారు. యూనియన్ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం కాకినాడ సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం సృష్టించిన ఇసుక సంక్షోభం, అనంతరం వచ్చిన కరోనా సంక్షోభం వల్ల నిర్మాణ రంగం కుదేలై రాష్ట్రంలో 25 లక్షల నిర్మాణ రంగంపై ఆధారపడిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఆర్థికంగా నష్టపోయిన భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని కార్మికశాఖ ద్వారా వివరాలు సేకరించి నేటికి మూడేళ్లు పూర్తవుతున్నా ఒక్క రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఏ ఒక్క కార్మికునికీ చెల్లించలేదని విమర్శించారు. 2021 సెప్టెంబర్ నెల నుంచి స్వయానా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాజశేఖర్ రెడ్డి హయం నుంచి అమలవుతున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పథకాలను నిలుపుదల చేసి కార్మికులను పెనం మీద నుంచి పొయ్యిలోకి పడేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ 1996 అసంఘటిత కార్మికుల సంక్షేమ చట్టం ద్వారా కార్మికులకు అందుతున్న చట్టబద్ధ పథకాలను నిలిపేసి, జగన్ ప్రభుత్వం నిర్మాణ కార్మికులు కష్టార్జితం అయిన సంక్షేమ బోర్డు నిధులు సుప్రీంకోర్టు తీర్పుకి వ్యతిరేకంగా రూ.2,450 కోట్లు తన అవసరాలకు దారి మళ్లించి కార్మికుల చేతిలో ఖాళీ కంచం పెట్టి రెండు విధాలుగా అన్యాయం చేసిందన్నారు. నాలుగేళ్లుగా అనేకసార్లు నాయకులకు, కార్మికశాఖ ఉన్నతాధికారులకు వినతులు అందించినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. జగన్ ప్రభుత్వం కార్మికులకు చేసిన అన్యాయాన్ని ప్రతిఘటించేందుకు ప్రతి కార్మికుడూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. జులై 1న జిల్లాలో ఉన్న స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యేలకు కార్మికులందరితో వెళ్లి వినతిపత్రం ఇవ్వాలని, జులై 18, 19 జరిగే నాయకత్వ శిక్షణా తరగతులకు అన్ని సంఘాల ప్రధాన నాయకత్వం హాజరవ్వాలని, ఆగస్టు 1న అన్ని మండలాల తహశీల్దార్ కార్యాలయాల వద్దా ఘెరావ్ చేయాలని కార్యాచరణ ప్రకటించారు. ఈ ఈ సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కరణం విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షుడు వాసంశెట్టి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి మేడిశెట్టి వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు జీవా, వానపల్లి శివయ్య, లోవబాబు పాల్గొన్నారు.

పాఠశాలల బస్సుల భద్రతపై పరిశీలన

ప్రజాశక్తి-కాకినాడ

రహదారి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని ధ్రువపత్రాలూ కలిగిన పాఠశాల బస్సులను మాత్రమే రోడ్లపైకి అనుమతిస్తామని కాకినాడ ఆర్‌టిఒ ప్రసాద్ వెల్లడించారు. ప్రస్తుతం పాఠశాలలు పున్ణప్రారంభం అయినందున జిల్లాలోని అన్ని పాఠశాలల బస్సులను తనిఖీలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 1301 బస్సుల తనిఖీలు చేపట్టగా కాకినాడ 734, కత్తిపూడి పరిధిలో 185, పెద్దాపురం ఎంవీఐ పరిధిలో 131 మొత్తం 1050 బస్సులు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. కాకినాడ ఆర్‌టిఒ పరిధిలో 165, కత్తిపూడి పరిధిలో 41, పెద్దాపురం ఎంవిఐ పరిధిలో 45 మొత్తం 251 పాఠశాల బస్సులు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు గుర్తించామన్నారు. కాకినాడ 31, పెద్దాపురం 1 మొత్తం 32 బస్సులు తగిన ధ్రువపత్రాలు లేని కారణంగా నిలిపివేశామన్నారు. కాకినాడ 17, కత్తిపూడి 9, పెద్దాపురం పరిధిలో 12 మొత్తం 38 బస్సులకు జీవితకాలం పూర్తైనందున రోడ్లపై తిరుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. 181 బస్సులు తగిన మరమ్మతులు నిర్వహించుకుంటే రోడ్లపైకి అనుమతిస్తామన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ కేసులపై దృష్టి పెట్టాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి

పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తుపై దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేయడంతోబాటు నేరస్తులకు శిక్ష పడేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ అట్రాసిటి కేసులు, మహిళలకు సంబంధించిన కేసులు, గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసులపై తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి కేసుల సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు సూచించారు. మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు, ఆన్ లైన్ ఫ్రాడ్స్‌పై ప్రతి పోలీసు అధికారీ అవగాహన కలిగి ఉండాలి. లోన్ యాప్ మోసాలపై ప్రజలకు అవగాహన, వాటిపై ప్రచారం కొనసాగించాలి, నమోదైన కేసులలో రికవరీ జరిగేలా దర్యాప్తు జరగాలన్నారు. రాత్రి గస్తీ పెంచి, డైనమిక్ బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని చోరీ సొత్తు రికవరీ పెంచాలన్నారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో ఛార్జ్ షీట్లు ఏ విధమైన ఆలస్యం లేకుండా ఫైల్ చేసి, కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో కేసుల దర్యాప్తును వేగముగా పూర్తి చేయాలన్నారు. అలవాటుగా నేరాలు చేసే నేరస్తులను గుర్తించి, ఎంపిక చేసిన నేరస్తులపై హిస్టరీ షీట్‌లను తెరచి పక్క జిల్లాల పోలీసు స్టేషన్ల అధికారులతో నిరతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా వుంచి వారి ద్వారా భవిష్యత్తులో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలన్నారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి పి.శ్రీనివాస్, ఎస్‌డిపిఒలు పి.మురళీ కృష్ణారెడ్డి, లతా కుమారి, డిఎస్‌పి జయరాం ప్రసాద్, ట్రాఫిక్ డిఎస్‌పి ఎం.వెంకటేశ్వర రావు, సిఐలు, ఎస్‌ఐలు, ఇతర విభాగాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

30న పెద్దాపురం కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 30వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర తెలిపారు. 20 అంశాలున్న అజెండాపై చర్చ జరుగుతుందన్నారు. అనంతరం 11:30 లకు కాంట్రాక్టు కమిటీ సమావేశం జరుగుతుందన్నారు. 5 అంశాలున్న ఎజెండాపై చర్చిస్తారన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

ఇంటి వద్దకే 'సంపూర్ణ పోషణ'

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంగన్‌వాడీ కేంద్రం నుంచి గర్భిణులు, బాలింతలకు అందించే సంపూర్ణ పోషణ కిట్లను జులై 1 నుంచి ఇంటి వద్దకే అందించనున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఒ మాధవి తెలిపారు. గాడిమొగ పంచాయతీలో సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, జార్జిపేటలో సర్పంచ్ పేర్ని ఆదినారాయణమూర్తి అధ్యక్షతన అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నళిని, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

క్షతగాత్రునికి ఎంఎల్‌ఎ పొన్నాడ సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216 పై ప్రమాదానికి గురై రోడ్డుపై పడి ఉన్న వ్యక్తిని చూసి ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మానవత్వం చాటారు. మంగళవారం పి.మల్లవరం సమీపంలో జాతీయ రహదారి 216పై ఒక గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై పడి ఉండగా అతనికి ఎంఎల్‌ఎ సహాయం అందజేశారు. గాయాలైన వ్యక్తిని దగ్గరుండి వాహనం రప్పించి, తాళ్ళరేవు సిహెచ్‌సికి పంపించి, వైద్యులకు ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తన గన్ మెన్‌ను కూడా అతడి వెంట పంపించారు.

జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కాకినాడ

జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక కమిషనర్ (రైతు భరోసా కేంద్రాలు) గోపాలకష్ణ ద్వివేది అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్, జెసి ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, గ్రామీణ నీటి సరఫరా విభాగాలకు సంబంధించి వస్తున్న అర్జీలు, వాటి పరిష్కారంపై ఆయా విభాగాల జిల్లాస్థాయి అధికారులతో చర్చించారు. ఇప్పటివరకు 3,082 జెకెసి అర్జీలు రాగా ఈ అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించే కార్యక్రమం అమల్లో కాకినాడ జిల్లా ముందు వరుసలో ఉందన్నారు. ఇదే పనితీరును కనబరుస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్ తదితర సేవలకు సంబంధించి వచ్చే అర్జీలపై డివిజన్, జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతప్తి వ్యక్తం చేసేలా పరిష్కరించేలా చూడాలన్నారు. ఆయా అర్జీల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని గోపాలకృష్ణ ద్వివేది సూచించారు. కొందరు అర్జీదారులతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకష్ణ ద్వివేది, కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికీ వెళ్లి మరీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు అధికారులు కషి చేయాలని సూచించారు. జులై 1వ తేదీ నుంచి సచివాలయాల వారీగా క్యాంపులు నిర్వహించి అక్కడికక్కడే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్‌సీ కార్డులు, జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ వంటి 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించాల్సి ఉంటుందని ద్వివేది వివరించారు. ఈ సమావేశంలో కాకినాడ ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ, జెడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, కుడా విసి కె.సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, గ్రామీణ నీటి సరఫరా ఎస్‌ఇ ఎం.శ్రీనివాసరావు, డిపిఒ ఆర్.విక్టర్, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు లయన్స్ క్లబ్ సేవలు భేష్

ప్రజాశక్తి- తాళ్లరేవు

సమాజానికి తాళ్ళరేవు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. తాళ్లరేవు లయన్‌స క్లబ్ హాలులో మంగళవారం నిర్వహించిన సేవా మహోత్సవంలో భాగంగా తాళ్లరేవు, గొల్లపాలెం లైన్స్ క్లబ్‌ల ద్వారా ఏడుగురు మహిళలకు కుట్టు మిషన్లు, ముగ్గురు మహిళలకు వెట్ గ్రైండర్లను ఎంఎల్‌ఎ అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లరేవు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బిల్లకుర్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్‌ఎ మాట్లాడారు. తాళ్ళరేవు క్లబ్ నిర్వహిస్తున్న బ్రహ్మార్పన్‌లో భాగంగా అభాగ్యులకు భోజనాలు, ప్రతి బుధవారం సిహెచ్‌సి వద్ద గర్భిణిలకు భోజనాలు అందించే కార్యక్రమాలు ప్రజలకు చాలా ప్రయోజనకరమైనవని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను నియోజకవర్గవ్యాప్తంగా అమలు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రకతి విపత్తుల సమయంలో సైతం పలు సేవలు అందించినట్టు జిల్లా గవర్నర్ వేలూరి సూర్యనారాయణ తెలిపారు.


చెత్త తొలగిస్తున్న ఆర్ అండ్ బి సిబ్బంది

వంతెన వద్ద చెత్త తొలగింపు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - తాళ్లరేవు

చెత్త ఇలా.. సాగునీరు పారేదలా... అనే శీర్షికన ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. మండలానికి వచ్చే ప్రధాన సాగునీటి కాలువపై ఇంజరం, కోలంక వంతెన దిగువ ఉన్న కల్వర్టు వద్ద కొద్దిరోజులుగా భారీ ఎత్తున చెత్త పేరుకుపోవడంతో సాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి యంత్రాల సహాయంతో చెత్తను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాన కాలువలో సాగునీరు ఫ్లోటింగ్ లేకపోవడం వల్ల చెత్త పూర్తి స్థాయిలో యంత్రానికి అందుబాటులోకి రాక పాక్షికంగా మాత్రమే చెత్తను తొలగించారు. పూర్తిస్థాయిలో చెత్త తొలగించాలంటే తాళ్ళరేవు ప్రధాన ఛానల్‌కు నీటిపారుదల శాఖ అధికారులు ఒకరోజు ప్రత్యేకంగా సాగునీటి వంతు కేటాయిస్తే గాని ఈ సమస్య పరిష్కారం కాదు.

సేవాదళ్ కన్వీనర్‌గా పద్మారావు

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైసిపి మండల సేవాదళ్ కన్వీనర్‌గా భూసారపు పద్మారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పద్మారావు ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌కు, ఎంపిపి రాయుడు సునీత, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జెడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాలువల్లో పూడిక తీయాలని ధర్నా

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వందలాది ఎకరాలకు సాగునీరు అందించే కాలువలు పూడికతీతలు వెంటనే తీయాలని రైతులు ఏలేశ్వరంలో మంగళవారం నిరసన చేపట్టారు. సిఐటియు నాయకులు ఆకుల గంగరాజు మాట్లాడుతూ నగర పంచాయతీ అధికారులు ఆక్రమణలు తొలగించిన వ్యర్థాలను పంట కాలువల్లో వదిలేయడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందని చెప్పారు. ఖరీఫ్ ఆకుముడులను వేసుకోవడానికి కూడా నీరు అందట్లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు కాలంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ కెవి.కొండలరావుకు, వైసిపి నాయకులకు రైతులు వినతిపత్రం అందించారు.

కార్టూ 'నిజం'



దీనికి బటన్ నొక్కడం కుదరదంటే వినిపించుకోరేం..!!

వివిఎస్‌లో ఒత్తిడి లేని విద్య



ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఒత్తిడి లేని విద్యా విధానం అందించడమే వివిఎస్ విద్యా సంస్థల ప్రత్యేకతని వివిఎస్ విద్యా సంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు. విద్యలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. సువిశాల ప్రాగణంలో విశాలమైన తరగతి గదుల్లో సొంత భవన సదుపాయం ఉండడంతో పాటు. అనుభవం అంకితభావం గల అధ్యాపకులతో బోధన ఉంటుందన్నారు. నిపుణులు రూపొందించిన విద్యా ప్రణాళికతో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడం, విశాలమైన క్రీడా ప్రాంగణం కలిగి విద్యార్థుల్లో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే ఆటలు, యోగా, కరాటే, క్లాసికల్ డాన్స్, డ్రాయింగ్ మొదలైనవి ఏర్పాటు చేశామన్నారు. నర్సరీ నుంచి డిగ్రీ వరకూ విద్య అందుబాటులో ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు





ఇంటర్‌లో కోర్సులు :-

ఇంటర్మీడియట్‌లో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్‌ఇసి గ్రూపులు తెలుగు, ఇంగ్లీషు మీడియంలో అందుబాటులో ఉన్నాయన్నారు.

డిగ్రీలో కోర్సులు :-

డిగ్రీలో బిఎస్‌సిలో మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ గ్రూపుతో పాటూ మ్యాథ్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ అలాగే బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, కంప్యూటర్స్ గ్రూపులు, బికాం వంటి గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు.

అక్రమాలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేస్తున్న అవినీతి అక్రమాలపై తెలుగుదేశం పార్టీ ప్రశ్నిస్తే తమ అవినీతి, భూ కబ్జాల, అరాచకాలను కప్పి పుచ్చుకునేందుకు వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని టిడిపి ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, గదులు సాయిబాబా, ఒమ్మి బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సురేష్ నగర్ మున్సిపల్ పార్క్ ప్రభుత్వ భూమిపై దొంగ డాక్యుమెంట్లు సృష్టించిన ఎంఎల్‌ఎ దోపిడీపై వనమాడి కొండబాబు పూర్తి ఆధారాలతో అధికారులు దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తున్నారన్నారు. రూ.130 కోట్ల భూ కుంభకోణాన్ని కప్పిపుచ్చుకునేందుకు వైసిపికి చెందిన జంప్ జిలానీ సుంకర విద్యాసాగర్ వ్యక్తిగత విమర్శలు చేస్తూ అవాస్తవాలు మాట్లాడుతున్నాడన్నారు. స్వార్థం కోసం కార్పొరేటర్లను ప్రలోభ పెట్టి ఆయన భార్యను మేయర్‌గా ఎలా చేశాడో ప్రజలకు తెలుసన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తిత్వం కొండబాబుదని, అధికారంలో ఉన్నప్పుడు అక్రమ వ్యాపారాలతో దోచుకుని అధికారం పోయాక దోచుకున్న సొమ్ముతో ఇతర రాష్ట్రాలకు పారిపోయే ద్వారంపూడికి పోలికేటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడు వీరు, మూగు రాజు, ఏరిపిల్లి రాము, చోడిపిల్లి సతీష్, మాదే అంద్రియ్య, పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - సీతానగరం

చోరీ కేసులో పోలీసులు మంగళవారం నిందితుని అరెస్ట్ చేశారు. బుజ్జవరగూడెం మండలం బొబ్బిల్లగూడెం గ్రామానికి చెందిన పట్లం కిషోర్ మేగా కంపెనీ లారీపై డ్రైవర్గా పని చేస్తున్నాడు. పుష్పవరపుటపుంలో ఒక గదిలో ఉంటూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీకి పాల్పడ్డాడు. నిందితుని పోలీసులు పట్టుకుని 58 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కోరుకొండ సిఐ ఉమామహేశ్వరరావు సిబ్బంది ఎఎస్ఐ సమర్థరాజు, పిసి అశోక్, మరియు అవినాష్లను అభినందించారు.

బైకులు ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి-చాగల్లు

ఊనగట్ల శివారు మెయిన్ రోడ్డుపై రెండు బైకులు ఢీకొని గ్రామానికి చెందిన గూడూరి జయ గణేష్ (18) మృతి చెందాడు. మరొకరు గాయపడగా ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య సహాయం పొందుతున్నారు. మృతుడు జయ గణేష్ చాగల్లు నుండి తన గ్రామానికి ఊనగట్ల గ్రామానికి వస్తుండగా మరో బైకు అతివేగంగా ఢీకొంది. హెచ్సి వి.శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

తోటపేట మెయిన్ రోడ్డులో సోమవారం రాత్రి ఇద్దరు ఒక మహిళ మెడలో బంగారు చైన్ లాక్కుని పరారయ్యారు. తోటపేట గ్రామానికి చెందిన సావిత్రి రామాలయానికి వెళ్లి వస్తుండగా ఆమె మెడలోని ఎనిమిది కాసుల బంగారు చైన్ లాక్కుని పరారయ్యారు. ఎస్ఐ బి.వినోద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


కేసుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి మండపేట

చోరీ కేసుల్లో నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్టు డిఎస్పి టిఎస్ఆర్కె ప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపేట పట్టణంలో ఈ నెల 19న స్థానిక కష్ణ థియేటర్ వద్ద మోటార్ సైకిల్ డిక్కీలో పెట్టిన రూ.62,000 నగదు చోరీపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ అశోక్ రెండు బందాలుగా గాలింపు చేట్టారన్నారు. సోమవారం స్థానిక బైపాస్ రోడ్డులో చిత్తూరు జిల్లాకు చెందిన పి.శరవణ, ఆర్.ప్రకాష్, వి.శామ్యూల్, ఎస్.సత్యవేలు అనుమానాస్పదంగా ఉండగా అదుపులోకి తీసుకుని విచారించారు. మండపేటతో పాటు రామచంద్రపురం, కడియం, పశ్చిమ గోదావరి జిల్లా కోడూరు, పల్నాడు జిల్లా చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, ప్రొద్దుటూరు, తమిళనాడులో వీరు చేసిన నేరాలు వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుండి మూడు మోటార్ సైకిళ్లు రూ.1,92,300 నగదు స్వాధీన పరుచుకున్నట్లు డిఎస్పి తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న టౌన్ ఎస్ఐ అశోక్, ఎఎస్ఐ చిన్నారావును అభినందించి వారికి నగదు పురస్కారాలను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం-జి.మేడపాడు కెనాల్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. బైకును వ్యాన్ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం కాకినాడ ఆసుపత్రికి తరలించారు.

సక్రమంగా విధులు నిర్వహిస్తే గుర్తింపు

ప్రజాశక్తి గండేపల్లి

సక్రమంగా విధులు నిర్వహిస్తే తగిన గుర్తింపు ఉంటుందని ఎస్పి సతీష్ కుమార్ అన్నారు. గంజాయి కేసులో ఐదుగురు నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన గండేపల్లి ఎస్ఐ వై.గణేష్కుమార్, సిబ్బంది నాగేశ్వరావు, సూరిబాబుకు ఎస్పి రివార్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరిని జడ్పిటిసి మంగతాయారుబాబు తదితరులు అభినందించారు

అందరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - సామర్లకోట

అందరూ మొక్కలు నాటాలని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సత్యనారాయణ అన్నారు. మంగళవారం తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు లేదా పెళ్లి రోజు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలరన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు దవులూరి సుబ్బారావు, తోటకూర సాయి రామకష్ణ, టి.గంగాధర్, వింజమూరి విశ్వనాథ్, తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బిసి హాస్టల్ పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 11వ వార్డులో ఆవార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబీ అప్పన్నబాబుతో కలసి మంగళవారం పర్యటించారు.వార్డులోని బిసి హాస్టల్ను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువు కోవాలన్నారు. అనంతరం వార్డులో ఇంటింటికీ వెళ్లి పారిశుధ్య నిర్వహణ తదితర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జంగా శాంతకుమారి, కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

చిప్కో ఉద్యమ స్వర్ణోత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ మంగళవారం చింతలూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాఠశాలలోని చెట్టుని హత్తుకుని పర్యావరణం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉడతా వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రెడిట్ సొసైటీ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు


సదస్సులో మాట్లాడుతున్న శ్రీకాంత్

ఎపి బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఉభయ గోదావరి జిల్లాల మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. తాళ్లరేవు శివాలయంలో మండలంలోని పలువురు బ్రాహ్మణులకు క్రెడిట్ సొసైటీ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అనుబంధంగా కొనసాగుతూ, బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలు తీర్చడానికి సొసైటీ పని చేస్తుందని తెలిపారు. ఎపిలో నివసిస్తు 18 ఏళ్ళ నిండిన బ్రాహ్మణులు రూ.600 చెల్లించి సభ్యులుగా చేరవచ్చన్నారు. దీనిలో రూ.500 వాటా ధనంగాను, సభ్యత్వం రూ.100 ఉంటుందని తెలిపారు. సభ్యులుగా చేరిన వారు నగదు డిపాజిట్ చేసుకోవడంతో పాటు వ్యక్తిగత రుణాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు డ్వాక్రా సంఘాల వంటి సేవలు క్రెడిట్ సొసైటీ ద్వారా లభిస్తాయని అన్నారు. యువకులకు రూ.రెండు లక్షల వరకు వ్యాపారాలకు రుణం అందించనున్నట్లు పేర్కొన్నారు. బ్రాహ్మణ ఉద్యోగులకు సొసైటీ ద్వారా సేవలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా సుమారు 20 మంది సభ్యత్వం స్వీకరించినట్లు మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలూరి కాశి బాబు, శివరామకృష్ణ, భాస్కర శర్మ, బాబి, మర్ల ఫణి, హరిబాబు, శ్రవణ్ కుమార్, నాగమణి, పురుషోత్తమ అవధానులు తదితరులు పాల్గొన్నారు.

'బచ్చు'లో క్రమశిక్షణతో కూడిన విద్య

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తమ స్కూల్ విద్యార్థులు ప్రభుత్వ ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన బోధన ద్వారా విద్యార్థులు ఏటా ఉత్తమ ఫలితాలు సాధించ గలుగుతున్నారని బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హెచ్ఎం తోటకూర సాయి రామకష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ చందలాడ శ్రీనివాసరావు, వైస్ చైర్పర్సన్ పప్పు మాధవి దేవి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పాఠశాలల్లో చేర్పించిన తల్లిదండ్రులు మీ పిల్లల చదువుల విషయంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక సదుపాయాలను ఉపయోగించు కోవాలన్నారు. దీనిలో భాగంగానే సమావేశంలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే వివిధ పథకాలను వివరించారు. విద్యార్థులు బడి మానకుండా ఉండాలని, ప్రతి రోజూ సకాలంలో హాజరవ్వాలని కోరారు. తమ పాఠశాల చదువుతో పాటు క్రీడలల్లోనూ వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి పట్టణ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తాళ్లూరి వైకుంఠం, వి.రాజు, జి.గోవిందు కె.అరుణ, కెవివి.సత్య నారాయణ, ఎఎల్వి.కుమారి, కె.శ్రీనివాస్, డివిఆర్ఎన్.వల్లి అధిక సంఖ్యలో తల్లి దండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోటనందూరు

గ్రామీణ పట్టణ పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చాలని భీమవరపుకోట సర్పంచ్ జగటాల వీరబాబు అన్నారు. మంగళవారం కోటనందూరు, బొద్దవరం, కెఇ.చిన్నయ్యపాలెం, పి.కొట్టం, భీమవరపుకోటలో ఉన్న ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరపుకోటలో వీరబాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి రాష్ట్రంలో అత్యధికమైన నిధులను కేటాయించి, విద్యా దీవెన, అమ్మ ఒడి విదేశీ విద్య దీవెన, పథకాలను అందిస్తున్నారన్నారు. ఎన్నడూ లేనంత విధంగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యా బోధన సాగిస్తున్నారని,పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎ.శ్రీనివాస్, సర్పంచులు వేగి అప్పలనాయుడు, ఎంపిటిసి కొత్తపెల్లి మాణిక్యాలరావు, విద్య కమిటీ చైర్మన్ ఉల్లూరి శ్రీను, ఉపాధ్యాయులు ఎన్.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని పెద్దాపురం డిఎస్పి లతా కుమారి పేర్కొన్నారు. సిఐ కె.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆటో డ్రైవర్లు కొందరు ప్రయాణికులు మర్చిపోయిన విలువైన సామగ్రి సైతం తిరిగి వారికి అప్పగించడంలో సేవాభావం కలిగి ఉంటారన్నారు. పాసింజర్ ఆటో నడుపుతూ కుటుంబ జీవనం సాగించే ప్రతి ఆటో డ్రైవర్ ప్రయాణికులను అందర్నీ క్షేమంగా తమ తమ గమ్యస్థానాలకు చేర్చేందుకు కృషి చేయడమే కాక ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాపిక్ ఎస్.ఐ. గరగారావు, తడితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


రోగులతో మాట్లాడుతున్న గోపాలకృష్ణ దివ్వేది

ఆసుపత్రిలో ద్వివేది తనిఖీలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ గోపాల కృష్ణ దివ్వేదీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిహెచ్సిని ఆయన కలెక్టర్ కృతికా శుక్లా తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని, రోగులకు మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వార్డులో చికిత్స పొందుతున్న పేషంట్లను సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల పట్ల ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా,డిసిహెచ్ఎస్ డాక్టర్ విష్ణువర్ధిని, సూపరింటెండెంట్ డాక్టర్ అమల, డాక్టర్లు శ్రీదేవి, సంతోషలక్ష్మి, సమంత పాల్గొన్నారు.

సస్య రక్షణ చర్యలతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పెదబ్రహ్మదేవం గ్రామంలో ప్రముఖ బిఎఎస్ఎఫ్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు పి.గోపాల కష్ణ మాట్లాడుతూ సస్యరక్షణ చర్యలు అవలంబించక పోవడం, అవగాహన లేకపోవడం వల్ల అధిక దిగుబడి పొందలేక నష్టపోతున్నారన్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగంలో జరుగుతున్న నూతన పద్ధతులు తెలుసుకుని అనుసరించడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చునన్నారు. వరిలో నూతన ఆవిష్కరణ అయిన ఫేసెట్ అనే మందును ఏకరాకు 400మి.లి. చొప్పున వాడుకోవాలన్నారు. నాట్లు వేసే వరిలో కూడా వాడుకోవచ్చన్నారు. ఈ సదస్సులో అవినాష్, మండవిల్లి వెంకటరావు, సిహెచ్వి.జనార్ధన రావు, కె.చిట్టిబాబు, తోటకూర సూర్య ప్రభాకర రావు, పడాల లక్ష్మణ రావు, పెంటపాటి బుజ్జి, పెదబ్రహ్మదేవం, మేడపాడు గ్రామాల రైతులు హాజరయ్యారు.

ఆలయాలు, మసీదులకు భద్రత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా వ్యాప్తంగా ప్రముఖ ఆలయాల్లోనూ, మసీదుల్లోనూ ప్రశాంత వాతావరణంలో ప్రార్థన నిర్వహించుకునేందుకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్పి సతీష్ కుమార్ పేర్కొన్నారు. తొలి ఏకాదశి, బక్రీద్ రెండు పండుగలు ఒకే రోజున రావడంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. వివిధ మతాల కులాల సమ్మేళనంతో భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉండాలన్నారు. సంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించి ఇతరుల మనోభావాలకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరూ మెలగాలన్నారు. సోషల్ మీడియాలో ఏ విధమైన పుకార్లు వదంతులు ప్రచారం చేయొద్దని సూచించారు.

పథకాలందని వారి కోసం 'సురక్ష'

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

అర్హులైనా పథకాలు రానివారి కోసం జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టిందని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. మంగళవారం సామర్లకోట క్యాంపు కార్యాలయంలో జగనన్న సురక్షా పథకం అమలులో భాగంగా సమీక్షా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంను విజయవంతం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ చైర్మన్లు బొడ్డు తులసీ మంగతాయారు, గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** 11 రకాల సేవలను ఉచితంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక అంకయ్యపేటలోని సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎల్ఒ సందీప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు నీలంశెట్టి అమ్మాజీ, కట్టా రాజబాబు, పట్టణ కన్వీనర్ చింతా శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్ర సిబ్బందిపై దివ్వేది ఆగ్రహం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట వ్యవసాయ విత్తన ఉత్పత్తి పరిశోధన క్షేత్రం పని తీరుపై రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ గోపాలకృష్ణ దివ్వేది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సామర్లకోటలోని వ్యవసాయ విత్తన పరిశోధన క్షేత్రాన్ని ఆయన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో పలు ల్యాబ్లను ఆయన పరిశీలించారు. రైతుల నుంచి సేకరించిన మట్టి నమూనాల కవర్లపై ఎలాంటి వివరాలు కనిపించకపోవడంతో అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎన్ని నమూనాలు రైతుల నుంచి సేకరించారని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారుల పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొబైల్ భూసార పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం అందించిన వాహనాన్ని వినియోగించకుండా వదిలిపెట్టడాన్ని ప్రశ్నించారు. రైతులకు మేలు జరిగే విధంగా భూసార పరీక్షలు మరింత ఎక్కువగా చేయాలని సూచించారు. అనంతరం ఉండూరులోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. (జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ ఎడిఎలు భాస్కరరావు, పద్మశ్రీ, రత్న ప్రశాంతి, మండల వ్యవసాయాధికారి ఇమ్మిడిశెట్టి సత్య, ఎఇఒలు పాల్గొన్నారు.

జగనన్న లే ఔట్లలో సదుపాయాల కల్పన

ప్రజాశక్తి-పెదపూడి

జగనన్న కాలనీల లేఅవుట్లలో త్వరలో డ్రెయిన్లు, రోడ్లు, తాగునీరు సదుపాయాలు త్వరలో ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి, కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి గోపాలకృష్ణ ద్వివేది చెప్పారు. జి.మామిడాడ గ్రామంలోని జగనన్న హౌసింగ్ లేఔట్స్ ఆయన, జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా తదితరులు మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.విజయభాస్కర్, తహసీల్దార్ టి.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి టిడిపి మినీ మేనిఫెస్టో

ప్రజాశక్తి కాకినాడ రూరల్

టిడిపి అధినేత చంద్రబాబు మహానాడులో విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళతామని రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. మంగళవారం వలసపాకల గ్రామంలోని తమ స్వగృహంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. మినీ మానిఫెస్టోను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 'వస్తున్నా మీ గ్రామానికి మీ అనంత లక్ష్మి' కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాల కరపత్రాలతో ప్రతి ఇంటిని సందర్శిస్తామన్నారు. ఈ నెల 29 నుండి కరప మండలం కొంగోడులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.

పలువురికి గుండె వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కోటనందూరు

మండల కేంద్రమైన కోటనందూరులో మోహన్ డాక్టర్ ఆధ్వర్యంలో విశాఖపట్నంకు చెందిన కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సౌజన్య 70 మందికి ఉచితంగా గుండె వైద్య పరీక్షలను నిర్వహించారు. బిసి, సుగర్, ఇసిజి టూడాట్ ఎకో టెస్టులను ఉచితంగా నిర్వహించారు. అల్లిపూడి, కాకరాపల్లి, కోటనందూరు బిహెచ్.కోట, జగన్నాధపురం, తాటిపాక గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండల అభివృద్ధి కార్యాలయంలో డ్వాక్రా సమాఖ్య సంఘాల యానిమేటేర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా సిఎం జగన్ పనిచేస్తున్నారని ఆదిశ గా మహిళ సమైక్య సంఘాలు బలోపేతం కావాలన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అభివృద్ధి చెందితే మండల స్థాయిలో మహిళా మాల్స్ ఏర్పాటు చేసేఅవకాశం ఉందన్నారు. సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాసంశెట్టి లావణ్య, కోశాధికారి వాసంశెట్టిపద్మారెడ్డి, డిఆర్డిఎ ఎపిఎం నాగరాజు, క్లస్టర్ కోఆర్డినేటర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో తప్పనిసరిగా ప్రభుత్వం ఆదేశించిన మెనూ పాటించాలని రామచంద్రపురం డివైఇఒ పి.శాలెం రాజు అన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల నుండి వివరాలు సేకరించారు. అనంతరం రికార్డులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు పోషకాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఎండిఎం సిబ్బందికి సూచనలు చేశారు. పాఠశాల్లో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పి.రామలక్ష్మణ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపేట

నియోజకవర్గంలో సుమారు 17 వేల మందికి పైగా ఇళ్ల పట్టాలు అందజేశామని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం అవిడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొని సుమారు800 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార్గన గంగాధర్రావు, జెడ్పిటిసి సభ్యుడు గూడపాటి రమాదేవి, గొల్లపల్లి డేవిడ్ రాజ్, గ్రామ సర్పంచ్ రెడ్డి చంటి, ముత్యాల వీరభద్రరావు, బి.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సొమ్ముల కోసం అగ్రిగోల్డ్ బాధితుల డిమాండ్

ప్రజాశక్తి-కాకినాడ

అగ్రిగోల్డ్ బాధితులకు సొమ్ములు చెల్లించాలని పలువురు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సువార్త పాల్ అధ్యక్షతన కాకినాడ గాంధీ భవన్లో మంగళవారం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులందరూ సామాన్య, మధ్యతరగతి ప్రజలని, వారు కాయకష్టం చేసి దాచుకున్న సొమ్ములన్నారు. వైసిపి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు భరోసా ఇచ్చి ఎన్నికల్లో గద్దెనెక్కి నాలుగేళ్ల గడుస్తున్నా బాధితుల సమస్యల పరిష్కరించడంలో విఫలం అయిందన్నారు. 2024 ఎన్నికల్లో లోపు అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ రూపంలో ఉన్న సొమ్మును చెల్లించాలని లేకుంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను మాజీ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జనసేన పార్టీ నేత ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ నేత దాట్ల గాంధీ రాజు, ఆర్పిఐ నాయకుడు పిట్టా వరప్రసాద్, కాల్లూరి కష్ణమోహన్, తోకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్పికి 12 వినతులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎస్పి ఎస్.సతీష్ కుమార్ ఏర్పాటు చేసిన డయల్ యువర్ ఎస్పి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు 13 వినతులు రాగా ఈ సమస్యల పరిష్కారానికి ఎస్పి తక్షణం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం డయల్ యువర్ ఎస్పి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సమస్యలు విన్నవించుకునేందుకు మంగళవారం బాధితులు 0884- 2371744 నంబర్కు చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

యానాం వార్తలు

29న యువ ఉత్సవం-2023

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వ క్రీడా,యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర యానాం ఆధ్వర్యంలో ఈనెల 29న గురువారం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి యువ ఉత్సవం 2023 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారి తిర్రి గోపి తెలిపారు. ఈ సందర్భంగా తిర్రి గోపి, మన్నే కిరణ్ మంగళవారం ఆర్ఎఒ మునిస్వామి ఉత్సవం పోస్టర్ను ఆవిష్కరించారు. యువ ఉత్సవంలో భాగంగా డ్రాయింగ్, కవిత్వం, కల్చరల్, మొబైల్ ఫోటోగ్రఫీ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా పుదుచ్చేరి రాజ్యసభ సభ్యులు సెల్వ గణపతి, విశిష్ట అతిథులుగా స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి

ప్రజాశక్తి - యానాం

హెలెన్ కెల్లర్ 143వ జయంతి ఉత్సవాలను చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక బీచ్ రోడ్ లో ఉన్న ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ముందుగా హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ తన జీవితాంతం వికలాంగుల సమస్యలపై నిరంతరం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయకుమారి, సుశీల, మహేశ్వరీ, చైల్డ్ లైన్ సిబ్బంది జివివిఎస్ తాతారావు, కె.దేవి, శ్రీదేవి, హెచ్.నూకరత్నం, ఎస్.విజయలక్ష్మి, ఎం.గీత పాల్గొన్నారు.

గోడ కూలి బైక్ ధ్వంసం

ప్రజాశక్తి - యానాం

స్థానిక యానాం ఫైర్ స్టేషన్ ప్రక్కనున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ ప్రహరీ గోడ కూ ఒక బైక్, సైకిల్ ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. దరియాలతిప్ప గ్రామానికి చెందిన పులపకూర భైరవమూర్తి తన బైక్పై పత్తిగొందు గ్రామానికి తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు.